
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
ఆదివారం 16 మార్చి 2025



ఉష్ణోగ్రత : గరిష్ఠం 40.6 కనిష్ఠం 28.9

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:32 (ఆదివారం సాయంత్రం)
సహర్: 5:01 (సోమవారం ఉదయం)

ఇదేం నిర్లక్ష్యం!



మీర్‌పేట్ సబ్ సెంటర్ వద్ద పడేసిన వ్యాక్సిన్లు (ఫైల్)

పిల్లల ఆరోగ్యంపై వైద్యశాఖ పర్యవేక్షణ కొరవడింది. నవజాత శిశువు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యల్లో అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం చేపట్టే ఉచిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వంద శాతం లక్ష్యాన్ని చేరుకోలేకపోతోంది. మాతా శిశు మరణాల రేటును తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సిన్లు పలు ప్రాంతాల్లో రోడ్లమీద దర్శనమివ్వడం చూస్తే వైద్య సిబ్బంది ఉదాసీనతకు అద్దం పడుతోంది.



- పిల్లల ఆరోగ్యంపై అలసత్వం
- వ్యాక్సినేషన్‌పై కొరవడిన పర్యవేక్షణ
- రోడ్లపై దర్శనమిస్తున్న టీకాలు
- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు
- అధికంగా నమోదవుతున్న మిజిల్స్, డిఫ్తీరియా, హెపటైటిస్ కేసులు

రంగారెడ్డి అర్బన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 25 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 70 బస్తీ దవాఖానాలు, 122 పల్లె దవాఖానాలున్నాయి. పుట్టిన ప్రతీ శిశువు 12 ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందటానికి ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తోంది. నవజాత శిశువు నుంచి 16 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పలు విడతలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీసీజీ నుంచి టీడీ వరకు అన్నిరకాల టీకాలు ప్రతి బుధ, శనివారాల్లో వేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అభాసుపాలవుతోంది. టీకాలు వేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 30,969 మందికి వంద శాతం టీకాలు వేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ లెక్కలు చెబుతున్నాయి. కానీ ఇవన్నీ కాకి లెక్కలనే విమర్శలు వస్తున్నాయి. ఐసీడీఎస్ లెక్కల ప్రకారం జిల్లాలో 7నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలు 70,072 మంది ఉన్నారు. అలాగే 3ఏళ్ల నుంచి 6 సంవత్సరాల వయస్సు పిల్లలు 22,791 మంది ఉంటారు. టీకాల పంపిణీ కార్యక్రమంపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఆశించిన లక్ష్యం నెరవేరకుండా పోతుంది. ప్రధానంగా అర్బన్ ప్రాంతంలో ఈ పరిస్థితి అధికంగా కనిపిస్తోంది. ఫలితంగా మిజిల్స్, డిఫ్తీరియా, కోరింత దగ్గు, హైపటైటిస్ తదితర కేసులు అధికంగా వెలుగు చూస్తున్నాయి.

వ్యాక్సిన్ల నిల్వ, సరఫరా లోపభూయిష్టం..

వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ల నిల్వ, సరఫరాలో లోపభూయిష్టంగా ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల టీకాలు వికటించి చిన్నారులు చనిపోతున్న ఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వ్యాక్సిన్ సరఫరా చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పిల్లలకు సరైన సమయంలో

మిగతా 8వ పేజీలో...



మహేశ్వరానికి రేపు మంత్రి శ్రీధర్‌బాబు రాక

మహేశ్వరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవానికి ఈనెల 17న(సోమవారం) మహేశ్వరానికి మంత్రి శ్రీధర్‌బాబు రానున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్ తెలిపారు. మహేశ్వరంలో మంత్రి సమావేశానికి శనివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, లాజర్ పాల్గొన్నారు.

కుష్ఠు నిర్మూలనకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు

రంగారెడ్డి అర్బన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : కుష్టివ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తుగా లక్షణాలు గుర్తించి వారి ప్రొఫైల్ తయారు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఎల్‌సీడీఎస్ -25 కార్యక్రమంపై జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతీరోజు ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కుష్టివ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి వైద్యపరీక్షలు చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి పాపారావు, జిల్లా పారామెడికల్ అధికారి సులోచన, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధి పనుల్లో పొరపాట్లు సహించం



మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ శ్రీలత

మాడ్గుల మార్చి15, (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో చేపట్టే ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగితే సహించేది లేదని, తగిన చర్యలు తప్పవని డీఆర్‌డీవో పీడీ శ్రీలత హెచ్చరించారు. మాడ్గుల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి పనులపై 14వ విడత సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మస్టర్లలో కొట్టివేతలు ఉన్నాయని, చేయని పనులకు రికార్డులు చేశారని డీఆర్‌పీలు సభలో తెలిపారు. పనులపై ఫీల్డ్ అసిస్టెంట్ల పర్యవేక్షణ కొరవడటంతో అవకతవకలు జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. మళ్లీ పొరపాట్లు జరిగితే చర్యలు తప్పవని హెచరించారు. కార్యక్రమంలో ఏపీడీలు చరణ, నరేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో వేజన్న, ఏపీవో నర్సింగ్, టీఏలు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించండి



నిరసన దీక్షలో జంగయ్య తదితరులు

ఇబ్రహీంపట్నం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాల్ల జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి మద్దతు ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. కాగా వర్గీకరణ చట్టబద్ధత వచ్చేవరకు ఉద్యోగాల భర్తీ చేయవద్దని డిమాండ్ చేశారు. ఈర్లపల్లి బాబు, బోడ కృష్ణ, నరేందర్, గువ్వల యాదయ్య, అశోక్, ముత్యాలు పాల్గొన్నారు.

యాలాల లింగాలు.. కోవూరు జంగాలు



యాలాల మండల కేంద్రంలో ఓ రైతు పొలంలోని లింగం



గోవిందరావుపేట సమీపంలో నంది విగ్రహం

- యాలాల చుట్టూ సుమారు 100 రామలింగాలు
- పూర్వకాలం శ్రీరాముడే ప్రతిష్ఠించాడని ప్రతీతి

Sunday Special

యాలాల, మార్చి15 : యాలాల గ్రామం రామలింగాలకు ప్రతీక. గ్రామం చుట్టూ ఎక్కడ చూసినా రైతుల పొలాల్లో రామలింగాలే దర్శనమిస్తాయి. అందుకేనేమో ఈ గ్రామానికి 'యాలాల లింగాలు.. కోవూరు జంగాలు' అని నానుడి ఉంది. వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతానికి శ్రీరాముడు వచ్చి గ్రామం చుట్టూరా రామలింగాలను ఏర్పాటు చేశారని ఈ గ్రామ ప్రజల నమ్మకం. అప్పట్లో గ్రామం చుట్టుముట్టు గల రైతు పొలాల్లో దాదాపు 100 రామలింగాలు ఉండేవని, కొన్ని లింగాలను ఇతర ప్రాంతాల వ్యక్తులు తీసుకెళ్లారని చర్చించుకుంటున్నారు.

మ్యూజియంలో భద్రపరచి..

మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ అధికారి ఇక్కడి లింగాలను తీసుకెళ్లి అక్కడి మ్యూజియంలో భద్రపర్చారని పేర్కొంటున్నారు. 30 సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు చెందిన

మిగతా 6వ పేజీలో...

విద్యార్థులు క్రీడలకు దూరం!



- ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత
- ఆటలకు దూరమవుతున్న స్టూడెంట్స్
- చదువుకే పరిమితం.. ఒత్తిడితో సతమతం!

8

'ఫ్యూచర్‌సిటీ' అథారిటీలో మరో తొమ్మిది గ్రామాలను కలపాలి

- అఖిలపక్షం డిమాండ్
- కేఎల్లార్‌తో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు నివాసానికి వెళ్లిన నాయకులు
- సమయం ఇవ్వని మినిస్టర్.. నిరాశతో వెనుదిరిగిన నేతలు



అఖిలపక్ష నేతలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

కందుకూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో నేదునూరు, బాచుపల్లి, జైత్వారం, పులిమామిడి, ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, పెద్దమ్మతండా, దావుత్‌గూడతండాలను కూడా కలపాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించేందుకు శనివారం మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌తో కలిసి తరలివెళ్లారు. అసెంబ్లీ సమావేశాల జరుగుతున్న నేపథ్యంలో మంత్రి వారికి సమయాన్ని కేటాయించలేదు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ... సమస్యను వివరించడానికి ఐటి మంత్రి శ్రీధర్‌బాబు నివాసానికి వస్తే.. కనీసం తమను పట్టించుకోకుండా వెళ్లిపోవడం సమంజసం కాదన్నారు. 1983 నుంచి కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నాయని, అందులోని 26 గ్రామ పంచాయతీలను మాత్రమే ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీలో కలిపి మిగిలిన 9 గ్రామాలను వదిలేయడం సరికాదన్నారు. అన్ని గ్రామాలను ఫ్యూచర్‌సిటీలో విలీనం చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు అన్నారు.

కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అఖిలపక్ష పార్టీ నేతలతో మాట్లాడారు. కందుకూరు మండల ప్రజల అభిప్రాయాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు, ఫ్యూచర్‌సిటీ ప్రత్యేక అధికారి శేషాద్రి దృష్టికి తీసుకెళ్తానని కేఎల్లాఆర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు కె.రామక్రిష్టారెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, జి.శమంత, ఎండీ అఫ్జల్‌బేగ్, ఎస్ అమరేందర్‌రెడ్డి, యాలాల శ్రీనివాస్, బి.శ్రీనివాస్, పిట్టల పాండు, సురేష్, రాఖేష్‌గౌడ్, ఎ.నర్సింహ్మా, కత్తుల నర్సింహ్మా, సాధ పాండు రంగారెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, ఎ.కుమార్, కృష్ణ, యాదిరెడ్డి, రాంరెడ్డి తోపాటు నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హంసవాహన సేవ



హంసవాహనంపై స్వామివారు

తలకొండపల్లి, మార్చి15(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం అర్చకులు రామాచార్యులు, గోపాలాచార్యులు ఆధ్వర్యంలో పారాయణం, బలిహరణం, హంసవాహన సేవ, హనుమంత వాహనం, ప్రత్యేక పూజలు, మహాభిషేకం, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజ్‌కుమార్ రెడ్డి, ఈవో స్నేహలత, మాజీ సర్పంచ్ కాడెమోని శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, అర్చకులు ఆదిత్య, చక్రవర్తి పాల్గొన్నారు.

సంప్రదాయ పంటలు తగ్గుముఖం

● వాణిజ్య పంటల సాగుకు రైతుల ఆసక్తి..

తాండూరు రూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రసాయ ఎరువులు, మందులు, విత్తనాల ధరలు పెరగడంతో రైతులకు పంట పెట్టుబడి ఖర్చు ఎక్కువవుతున్నాయి. గిట్టుబాటు ధర లభించక సంప్రదాయ పంటలసాగు కనుమరువవుతోంది. ఎక్కువ ధర ఉండే పత్తి, కంది వంటి వాణిజ్య పంటలపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఆహార, తృణధాన్యాల సాగు తగ్గుతోంది. తాండూరు మండలంలో 25వేల ఎకరాల సాగు భూమి ఉండగా అందులో 60శాతం మంది రైతులు పత్తి, కంది సాగుచేస్తున్నారు. యాసంగిలో 20శాతం తెల్లజొన్న, 10శాతం తెల్ల సుకుమలు, 10శాతం శనగ వేశారు. ఒకప్పుడు తెల్లజొన్న, పచ్చజొన్న, కొర్రలు, రాగులు, తెల్ల కుసుమ వంటి పంటలను సాగుచేసేవారు. ఇప్పుడు రైతులు వాణిజ్య పంటలపై ఆసక్తి చూపడంతో తెల్లజొన్న సాగు తగ్గింది. ఇలా ఆహార ధాన్యాల సాగు తగ్గడంతో తెల్లజొన్న కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయి. గతంలో తృణధాన్యాలు ప్రతీ రైతు వద్ద బస్తాలకొద్దీ నిల్వ ఉండేది. ఒకప్పుడు ఎక్కువ విస్తీర్ణంలో సాగైన తెల్లకుసుమ సాగు పూర్తిగా తగ్గింది. కొర్రలు, రాగులైతే తాండూరు ప్రాంతంలో కన్పించడమే లేదు. తెల్లజొన్న అక్కడక్కడ సాగవుతోంది. తెల్లజొన్న సాగుకు ప్రభుత్వం సబ్సిడీలు, గిట్టుబాటు ధర ఇవ్వకుంటే సాగు కనుమరుగయ్యే అవకాశం ఉందని రైతులంటున్నారు.


నారాయణపూర్ వద్ద సాగవుతున్న తెల్ల జొన్నపంట

ఘనంగా కాన్షీరాం జయంతి

షాద్‌నగర్ అర్బన్/షాబాద్/ఆమనగల్లు/చౌదరిగూడ/కేశంపేట/కొడంగల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బీఎస్పీ వ్యవస్థాపక నేత కాన్షీరాం జయంతిని జరుపుకున్నారు. షాద్‌నగర్ చౌరస్తాలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేశారు. నాయకులు ఎం.భిక్షపతి, పాషా, లాలయ్య ఉన్నారు. కాన్షీరామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని టీజేఎస్ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి నాగని రామకృష్ణ అన్నారు. షాబాద్ మండలం నాగర్‌గూడలో అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, బాల్‌రాజ్ పాల్గొన్నారు. ఆమనగల్లులో డీఎస్పీ మండలాధ్యక్షుడు వంకేశ్వరం రమేశ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన వేడుకలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నర్సింహ, బలరామ్, హరి, మహేశ్, సురేశ్, యాదగిరి ఉన్నారు. కొందుర్గులో నిర్వహించిన కాన్షీరాం జయంతిలో పెంటయ్య, సంజీవ, నవీన్ ఉన్నారు. కేశంపేటలో కాన్షీరాం జయంతిని డీఎస్పీ మండలాధ్యక్షుడు మహిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పెయింటింగ్ అసోసియేషన్ ఇన్‌చార్జి మల్లేష్, తిమ్మగళ్ల రవి, ఆనంద్, తదితరులున్నారు. బహుజన పితామహుడు కాన్షీరాం అని అంబేడ్కర్ ప్రజాసంఘాల నాయకులన్నారు. కొడంగల్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఇస్సప్ప, రమేశ్‌బాబు, జగన్‌మోహన్, సాయిలు పాల్గొన్నారు.


కొడంగల్‌లో కేక్ కట్‌చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వినియోగదారుల
హక్కులపై అవగాహన కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. శనివారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 'వినియోగదారుల హక్కులు, న్యాయమైన పరివర్తన/మార్పు' అనే అంశంపై వివిధ శాఖల అధికారులు, వినియోగదారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన ప్రజలకు కలిస్తూ, మోసాలకు గురికాకుండా చైతన్యపర్చాలన్నారు. వినియోగదారులు మోసాలకు గురైతే ఎక్కడ ఫిర్యాదు చేయాలో అనే విషయాలను కూడా స్పష్టంగా తెలియజేయాలన్నారు. తూనికలు, కొలతల విభాగ అధికారులు విధిగా దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీసీఎస్వో మోహన్‌బాబు, డీఎల్‌ఎంవో రియాజ్, కలెక్టరేట్ ఏవో ఫరీనా ఖాతూన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో పనులు పూర్తిచేయాలి

వికారాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అదపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శనివారం డీఎంహెచ్‌వో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. డిప్యుటీ డీఎంహెచ్‌వో రవీంద్రయాదవ్‌తో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి చర్చించి అనంతరం డీఎంహెచ్‌వో వెంకటరవణతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్‌ను నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతున్న లీకేజీ మరమ్మతులు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ రిపేర్లు, నీటి సరఫరా, నీటి నిల్వ ట్యాంకులు, రోగులు వేచి ఉండే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు వంటి వివిధ అంశాలపై వైద్యులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ విధులకు సమయానికి హాజరుకావాలని, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలందించి వారి మన్ననలు పొందాలన్నారు. ప్రస్తుతం అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఈ నెల చివరి నాటికి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.


జూమ్ మీటింగ్ ద్వారా మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

రైతులకు సాగు నీటిని అందించాలి

వికారాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండుతున్న ఎండలతో పంటలు ఎండుతున్నాయని.. రేగొండి కొండాపూర్ రైతులకు సాగు నీటిని అందించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మహేందర్ కోరారు. శనివారం అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు న్యూ డెమోక్రసీ, తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. కొండాపూర్ చెరువు కింద 200ఎకరాల్లో వరి సాగుచేశారని, చెరువులో నీరులేక పంట ఎండుతోందన్నారు. నీరందకుంటే 200ఎకరాల్లో పంట మొత్తం ఎండిపోతుందని తెలిపారు. వెంటనే రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై.గీత, సంఘాల నాయకులు పి.శ్రీనివాస్, కూర యాదయ్య, జైపాల్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

యాలాల లింగాలు.. కోవూరు జంగాలు


తయాలాల-గోవిందరావుపేట రోడ్డులో ఉన్న శివలింగం

(5వ పేజీ తరువాయి)

ఓ వ్యక్తి యాలాలకు వచ్చి ఇక్కడి లింగాలపై రీసెర్చ్ కూడా చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. వందల సంవత్సరాల నుంచి గ్రామం చుట్టూ వందలాది లింగాలుండేవి. రానురాను వాటి సంఖ్య తగ్గిపోయింది. కాలక్రమంలో కొన్ని లింగాలు భూమిలోకి కూరుకుపోగా, మరికొన్ని లింగాలు ఇతర ప్రాంతాల వ్యక్తులు తీసుకుపోయారు. ప్రస్తుతం పొలాల్లో అక్కడక్కడ రామలింగాలు దర్శనమిస్తున్నాయి.

బంగారాన్ని రాశులుగా పోసి..

యాలాలతోపాటు యాలాల అనుబంధ గ్రామం గోవిందరావుపేట చుట్టూ లింగాలున్నాయి. యాలాల, గోవిందరావుపేట గ్రామాల్లో గతంలో అత్యధికంగా చిన్నచిన్న గుడులు కూడా ఉండేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఆ గుడులన్నీ కనుమరుగయ్యాయి. ఒకప్పుడు యాలాలో బంగారాన్ని రాశులుగా పోసి అమ్మేవారని నానుడి. ఇప్పటికీ కొన్ని శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో బంగారం ఉన్నట్లు స్థానికులు నమ్ముతుంటారు. కాలక్రమేన నది గ్రామం చుట్టూ ప్రవహించడంతో శ్రీరాముడు ఈ ప్రాతానికి వచ్చి రామలింగాలు ఏర్పాటు చేసుకుని పూజలు చేసి ఉండొచ్చని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు.



సండే సెలబ్రిటీ

వెంకట ప్రభు ప్రసాద్... ఈ పేరు అంతగా ఎవరికీ గుర్తుకురాక పోవచ్చు. కానీ 'సప్తగిరి' అనగానే ప్రేక్షకులు వెంటనే గుర్తుపట్టేస్తారు. సప్తగిరి చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి పదిహేనేళ్లు అవుతోంది. ఈ తరం హాస్యనటుల్లో అతి తక్కువ కాలంలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్న సప్తగిరి జీవితంలో ఎవరూ ఊహించని కొన్ని కోణాలున్నాయి. కొంత గ్యాప్ తర్వాత మళ్లీ ఇప్పుడు 'పెళ్లికాని ప్రసాద్' చిత్రంతో హీరోగా వస్తున్న సప్తగిరితో 'నవ్య' ఇంటర్వ్యూ.

సినిమా... జీవితం నేర్పిన పాఠాలివే

» హాస్య నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న మీరు ఈ మధ్య తెర మీద తక్కువగా కనిపిస్తున్నారు. కారణం ఏమిటి?

నాకే కాదు పరిశ్రమలోకి వచ్చిన పది, పదిహేనేళ్ల తర్వాత ఎవరికైనా కెరీర్ పరంగా కొంత గ్యాప్ రావడం సహజం. అప్పుడు ఆత్మపరిశీలన చేసుకొని, అడుగు ముందుకు వేస్తే మళ్లీ విజయాలు అందుకోవచ్చు. కెరీర్ పరంగా ఎలా ముందుకు వెళ్లాలా? అనే కొంత అయోమయ పరిస్థితే నా గ్యాప్‌నకు కారణం. రకరకాల కథలు, పాత్రలు నన్ను వెతుక్కుంటూ వస్తున్నాయి కానీ వాటిని 'అంగీకరించాలా? వద్దా?' అనే కన్‌ఫ్యూజన్ వల్లే ఇలా జరిగింది. చేసిన కొన్ని పాత్రలు ఫలితాన్ని ఇవ్వకపోవడం మరో కారణం. అలాగే చేసుకుంటూ పోతే కన్‌ఫ్యూజన్ పెరుగుతుందనిపించింది. అందుకే కొంత విరామం తీసుకొని, రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులను మరికొంత కాలం అలరించాలనే అభిప్రాయంతో తీసుకున్న గ్యాప్ ఇది.

» హీరో పాత్రలు, కామెడీ వేషాలు... ఈ రెండు పడవల ప్రయాణం ఇబ్బందేనా?

ఒక దశలో అలా ఇబ్బంది పడిన మాట వాస్తవం. 'రెండు పడవల ప్రయాణం చేస్తున్నాం. ఎటూ కాకుండా ఉన్నాం. ఇలాగైతే ఎలా?' అని మధనపడిన సందర్భాలు ఉన్నాయి. పరిశ్రమలో నాకు ఎలాంటి నేపథ్యం లేదు కనుక 'ధైర్యంగా నిలబడాలి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి' అని నాకు నేనే చెప్పుకొన్నా. కొంత ఇబ్బంది పడినా చాలా మంచి కథలు వచ్చాయి. వాటిల్లో 'పెళ్లి కాని ప్రసాద్' ఒకటి.

> ఏ మనిషి జీవితంలోనైనా ఒడుదొడుకులు సహజం. ఆ స్ట్రగుల్ నాకూ ఉంది. ఓపిక, సహనం ఉండాలి. సినిమా జీవితం అదే నాకు నేర్పించింది. ఇక్కడకు వచ్చి పోగొట్టుకున్నది ఏదీ లేదు.

» 'ఇక సినిమా ఫీల్డ్ వద్దు... ఇంటికి వెళ్లి పోదాం' అని ఎప్పుడైనా అనిపించిందా?

ఆ ఏడుకొండలస్వామి దయ వల్ల నాకు ఎప్పుడూ అలా అనిపించలేదు. 'ఏది ఏమైనా ఇక్కడే ఉండాలి, సాధించాలి' అని ఎప్పుడూ అనుకుంటాను. ఇది నాకు ఇష్టమైన రంగం, కష్టపెట్టే రంగం కాదు. ఇక్కడ ఎంత కష్టమైనా చాలా ఇష్టంతో ముందడుగు వేస్తాను. అందుకే 'వెనక్కి తిరిగి వెళ్లిపోదాం' అనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు, రాదు కూడా.

» మీరు స్ట్రగుల్ అయ్యే రోజుల్లో ఇబ్బంది పెట్టిన సంఘటనలు ఏవీ లేవా?

మనకు సంబంధం లేకుండా కొంతమంది మనమీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నప్పుడు చాలా బాధగా అనిపిస్తుంటుంది. 'వాళ్లను ఎలా తట్టుకోవాలి, ఆ పరిస్థితుల్ని ఎలా అధిగమించాలి?' అని అర్థం కాని రోజులు ఉన్నాయి. కొంతమంది నన్ను డీ గ్రేడ్ చేయాలని చూడడం, అవకాశాలు రాకుండా అడ్డుకోవడం కూడా జరిగింది. "హీరోగా నటిస్తున్నా కమెడియన్ వేషాలు కూడా చేస్తాను" అని ప్రకటించాను. పెద్దలను కలిసి వివరించాను. అయినా దాన్ని కూడా కొందరు చులకన చేసి మాట్లాడారు. నేను పట్టించుకోలేదు. మనం నిజాయితీగా ప్రయత్నాలు చేస్తే దేవుడి అండదండలు తప్పకుండా ఉంటాయని నమ్మాను. అలాగే అడుగులు వేస్తున్నాను.

> శత్రువులు నా జోలికి రాకుండా ఉంటే చాలు. అదే పదివేలు. నేను ఎదురు తిరిగే వ్యక్తిని కాదు, స్టేట్‌మెంట్లు ఇచ్చే రకాన్ని కూడా కాదు. "నా బతుకు నే బతుకుతాను. నా దారిన నన్ను పోనివ్వండి" అని బతిమాలుకునే మనిషిని నేను.

» హీరో కావాలనే కోరిక మీకెందుకు కలిగింది?

పదేళ్లు కమెడియన్‌గా నటించాను. వైవిధ్యం ఏదీ లేకుండా చేసిన కొన్ని పాత్రలు నాకే విసుగ్గా అనిపించాయి. 'విభిన్న పాత్రలు ఇస్తే అవి కూడా చేయగలను' అనిపించినప్పుడు, ఇతరుల నుంచి అటువంటి అవకాశాలు రానప్పుడు నన్ను నేను ప్రొజెక్ట్ చేసుకోవాలి కనుక హీరోగా నటించాలని అనుకున్నాను. సరిగ్గా అప్పుడే 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్ఎల్‌బీ' కథలు దొరికాయి. ఎమోషన్, సెంటిమెంట్ కూడా బాగా పండించగలనే పేరు వచ్చింది. అలా నన్ను నేను నిరూపించుకోకపోతే కమెడియన్‌గా కూడా కొనసాగడం కష్టం. 'అరే... సప్తగిరి ఇవి కూడా చెయ్యగలడా? ఇతనిలో ఈ టాలెంట్ కూడా ఉందా?' అనిపించుకోవడం కోసమే హీరోనయ్యాను. కేవలం కమెడియన్ కాదు, మంచి నటుడు కూడా అనిపించుకోవాలనే తాపత్రయంతోనే అప్పుడప్పుడు హీరో వేషాలు వేస్తున్నాను. ఆ రోజు 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్ఎల్‌బీ' చిత్రాలతో బీజం వేశాను కనుకే నాకు 'పెళ్లికాని ప్రసాద్' సినిమా వచ్చింది. హీరోగా మరో రెండు సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇన్నాళ్లుగా నేను చేయాలనుకుంటున్న హీరో పాత్ర 'పెళ్లికాని ప్రసాద్' లో దొరికింది. రెగ్యులర్‌గా కనిపించే సప్తగిరి ఇందులో ఉండడు. ఇది వినోదంతో నిండిన సినిమా. ఫ్యామిలీ ఓరియంటెడ్ చిత్రం.

» హీరోగా నటిస్తున్నప్పుడు మిస్ అయిన వేషాలు ఉన్నాయా?

నేను మిస్సయ్యాను అనడం కంటే 'మిస్ అయ్యేలా చేశారు' అని చెప్పడం బెస్ట్. నా బాధ కూడా అదే!

» అటువంటి పరిస్థితుల్లో మీకు మద్దతుగా ఎవరున్నారు?


దర్శకుడు మారుతి అన్న గురించి మొదట చెప్పాలి. నన్ను సొంత తమ్ముడిలా ఆయన చూస్తాడు. "ఏం పరవాలేదు నేనున్నా" అని ధైర్యం ఇస్తాడు. అలాగే అనిల్ రావిపూడి కూడా కొండంత అండగా ఉంటాడు.

» అనిల్ రావిపూడి సినిమాల్లో మీకు కనిపించకపోవడానికి కారణం?

మేమిద్దరం మంచి స్నేహితులం. ఆయన సినిమాల్లో నేను లేకపోవడానికి ప్రత్యేకించి కారణాలు ఏవీ లేవు. సందర్భం కుదరలేదు అంతే! అయితే ఆ లోటు కూడా త్వరలోనే తీరుతుంది. నాకు ఓ మంచి పాత్ర ఇవ్వబోతున్నాడు. మరో విషయం ఏమిటంటే 'పెళ్లికాని ప్రసాద్' బిజినెస్ విషయంలో అనిల్ చేస్తున్న సాయం అంతా ఇంతా కాదు. "ఈ సినిమా బాగుంటుంది. మీరు రిలీజ్ చేయాలి" అని శిరీష్ అన్నతో మాట్లాడాడు. స్నేహానికి అంత విలువ ఇచ్చే వ్యక్తి అనిల్ రావిపూడి.

» 'పెళ్లికాని ప్రసాద్' ఎలా ఉంటాడు?

ఇంతకాలం కమెడియన్‌గా నవ్వించాను. 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్ఎల్‌బీ' లాంటి మెసేజ్ ఓరియంటెడ్ చిత్రాల్లో హీరోగా నటించాను. మొదటి సినిమాలో పోలీస్, రెండో సినిమాలో లాయర్ పాత్రలు పోషించాను. ఇక ఇప్పుడు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడం కోసమే చేసిన సినిమా 'పెళ్లికాని ప్రసాద్'. పల్లెటూరులో జరిగే హిలేరియస్ ఎంటర్‌టైనర్ ఇది. అదృష్టవశాత్తూ కంటెంట్ బాగా కుదిరింది. సినిమాలో 54 సీన్లు ఉంటే అందులో 45 సీన్లలో సన్నివేశపరమైన హాస్యం అందరినీ నవ్విస్తుంది.



> 'రాజాసాబ్' చిత్రం హాస్యనటుడిగా నన్ను మళ్లీ నిలబెడుతుంది. ప్రభాస్ అన్న పక్కన దాదాపు సినిమా అంతా ఉంటా. 'పెళ్లికాని ప్రసాద్ టీజర్ రిలీజ్ చేసింది ప్రభాస్ అన్నే. సినిమాలో కొన్ని సీన్స్ చూసి ఇష్టపడి "ఈ సినిమాను నేను ప్రమోట్ చేస్తా" అని ముందుకు వచ్చారు. మహారాజు లాంటి మనస్తత్వం ఆయనది.

» హీరోగా మీకు తోటి హాస్యనటుల సపోర్ట్ ఎలా ఉంది?

అందరూ బాగా సపోర్ట్ చేస్తున్నారు. 'గిరీ... నువ్వు మళ్లీ విజృంభించాలి. నువ్వు కేవలం కమెడియన్‌వి మాత్రమే కాదు, మంచి నటుడివి" అని చెబుతున్నారు. 'పెళ్లికాని ప్రసాద్' బాగా ఆడాలని కోరుకుంటున్నారు.

» 'పెళ్లి కాని ప్రసాద్' పెళ్లి ఎప్పుడు?

చెబుతా. ఈ సినిమా తర్వాత అన్నీ శుభవార్తలే వింటారు.

• వినాయకరావు

ఇంట్లో ఇంపుగా...

కొన్ని రకాల మొక్కలను ఎండ ఎక్కువగా తగిలే ప్రాంతాల్లోనే కాకుండా ఇంట్లో నీడలో కూడా పెంచుకోవచ్చు. ఇలాంటి మొక్కల వల్ల ఇంటి అందం ఇనుమడిస్తుంది. అలాంటి మొక్కల గురించి.. వాటిని ఎలా అలంకరించుకోవాలో తెలుసుకుందాం..

మొక్కలు ఇవే...

- స్నేక్ ప్లాంట్, స్పైడర్ ప్లాంట్, పీస్ లిల్లీ వంటి మొక్కలకు ఎక్కువ సూర్యరశ్మి అవసరం ఉండదు. అందువల్ల వీటిని నీడలో ఉంచినా బాగా పెరుగుతాయి.
- ఎక్కువ నీళ్లు పోయకపోయినా కొన్ని మొక్కలు పెరుగుతాయి. సక్యులెంట్స్ జాతికి చెందిన ఎఖివెరియా, లేస్ అలో, జీబ్రా హవోర్తియా మొదలైన మొక్కలు ఈ కోవకు చెందినవి. ఇవి ఇప్పుడు అన్ని నర్సరీలలో దొరుకుతున్నాయి.
- కొబ్బరి మొక్కల జాతికి చెందిన చైనీస్ ఫ్యాన్, సాగో పామ్ వంటి వాటిని బాల్కనీలలో పెట్టుకుంటే బావుంటుంది. వీటికి ఎక్కువ నీళ్లు పోయాల్సిన అవసరం కూడా ఉండదు.



అలంకరణ ఇలా...

- ఇంటి అలంకరణలో మొక్కలకు స్థానం కల్పించాలనుకున్నప్పుడు.. వ్యక్తిగత అభిరుచికి తగినట్లుగా తొట్లు ఎంచుకోవాలి. మట్టి తొట్లకు బదులుగా ఇత్తడి, రాగి లోహపు తొట్లను ఎంచుకుంటే ఆధునికత ఉట్టిపడుతుంది. పింగాణీ తొట్లను ఇష్టపడేవారు లేత రంగులను ఎంచుకోవాలి.
- ఈ మధ్యకాలంలో మొక్కలను అలంకరించుకొనేందుకు వీలుగా స్టాండ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిని వాడి మొక్కలను వేర్వేరు ఎత్తుల్లో అమర్చుకోవచ్చు.
- వేర్వేరు ఆకారాల్లో... పరిమాణాల్లో... రంగుల్లో ఉన్న మొక్కలను ఎంచుకుంటే అవి వినూత్నంగా కనిపిస్తాయి. కాబట్టి రెండు మూడు రకాల మొక్కలను ఎంచుకుని వేర్వేరు ప్రదేశాల్లో అలంకరించుకోవాలి.
- గాజు సీసాలు, గ్లాసులు, పాత్రలను కూడా మొక్కల పెంపకానికి వాడుకోవచ్చు. వెదురు బుట్టలు, చేతి సంచులను కూడా మొక్కల పెంపకానికి వాడుకోవచ్చు.

కాలుష్యాన్ని తగ్గించే మొక్కలు

పీస్ లిల్లీ, స్నేక్ ప్లాంట్, మనీ ప్లాంట్, అలోవెరా, స్పైడర్ ప్లాంట్, బోస్టన్ ఫెర్న్ మొదలైనవి గాలిలో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. అందుకే వీటిని ఇంటిలోపల అలంకరించుకోవచ్చు. ఇవి గాలిలోని కార్బన్ మోనాక్సైడ్, ట్రైక్లోరోఎథిలీన్ లాంటి కలుషితాలను తొలగిస్తాయి.

ఓటీటీ విన్నర్స్



ఖాకీతో మాఫియా పోరు

తుషార్ కాంతిరే దర్శకత్వంలో శీతల్ భాటియా నిర్మించిన క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్'. గతంలో వచ్చిన 'ఖాకీ: ది బిహార్ ఛాప్టర్'కు ఇది సీక్వెల్. కోల్‌కతాలో మాఫియా చేతిలో ప్రభుత్వ అధికారులు హత్యకు గురవ్వడం, క్రిమినల్స్ అరాచకాలు పెరిగిపోవడం... శాంతి భద్రతలను కాపాడేందుకు ఐపీఎస్ అర్జున్ మైత్రా ఏం చేశాడనేది కథ. శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్స్, అవినీతి రాజకీయ నాయకుల బారి నుంచి సామాన్య ప్రజలను రక్షించేందుకు పోలీస్ వ్యవస్థ జరిపిన పోరును ఆసక్తికరంగా తెరకెక్కించారు. హిందీ, బెంగాలీ భాషల్లో తెరకెక్కిన ఈ సిరీస్‌లో జీత్, ప్రసేన్ జీత్ చటర్జీ, చిత్రాంగద సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు.

కెనడాలో పంజాబీ డాన్

ఓ పంజాబీ యువకుడు కెనడా వెళ్లి డాన్‌గా ఎదిగిన కథతో తెరకెక్కిన సిరీస్ 'కన్నెడ'. తమ కలలను నిజం చేసుకునేందుకు విదేశాలకు వెళ్లే భారతీయులు అక్కడ పడే కష్టాలను ఈ సిరీస్ ఆవిష్కరిస్తుంది. 1990ల్లో కెనడా నేపథ్యంలో కథ సాగుతుంది. పంజాబ్‌కు చెందిన నిమ్మా తన పాటల ద్వారా జాతివివక్ష, జాత్యాహంకారంపై పోరాటం చేస్తాడు. కొన్ని మాఫియా శక్తులు పగబట్టి అతన్ని వేటాడతాయి. తనను మట్టుపెట్టాలని చూస్తున్న గ్యాంగ్‌స్టర్స్ బారి నుంచి కాపాడుకోవడానికి అతనే ఓ ముఠాను ఏర్పాటు చేసి డాన్‌గా మారతాడు. చందన్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో పర్మీష్ వర్మ, రణ్‌వీర్ షోరే, జాస్మిన్ బజ్వా కీలకపాత్రలు పోషించారు.



ఒక్క హిట్.. ప్లీజ్!



ప్రతి శుక్రవారం టాలీవుడ్‌లో అనేక మంది రాతలు మారిపోతూ ఉంటాయి. పెద్ద పెద్ద అంచనాలతో వచ్చిన చిత్రాలు ఫట్ మంటాయి. కథబలం ఉన్న చిన్న సినిమాలు ఆడేస్తుంటాయి. ఈ క్రమంలో కొందరు స్టార్ హీరోలు కూడా హిట్‌ల కోసం పరితపిస్తూ ఉంటారు. మళ్లీ మంచి రోజులు రాకపోతాయా అని ఎదురుచూస్తూ ఉంటారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అలాంటి హీరోలెవరున్నారో చూద్దాం..

విజయం కోసం...

పెళ్లి చూపులు, అర్జున్‌రెడ్డి, గీత గోవిందం చిత్రాల హ్యాట్రిక్ హిట్‌లతో కెరీర్ ప్రారంభించిన విజయ్ దేవరకొండకు ఈ మధ్యకాలంలో విజయాలు దక్కలేదు. లైగర్ పూర్తిగా నిరాశపరిస్తే.. ఆ తర్వాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ కూడా అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఒక స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. ఇది మేలో విడుదలయ్యే అవకాశముంది. వరుస ఫ్లాప్‌ల బారిన పడిన విజయ్‌ని ఈ చిత్రమైన గట్టెక్కిస్తుందో లేదో చూడాలి.

ఆరేళ్ల నుంచి...

గత ఆరేళ్లుగా హిట్ కోసం ఎదురుచూస్తున్న నటుడు వరుణ్‌తేజ్. 2019లో వచ్చిన 'గద్దల కొండ గణేశ్' తరవాత వరుణ్‌కు చెప్పుకోదగిన విజయం లభించలేదు. ఈ మధ్యనే విడుదలైన 'మట్కా' ప్రేక్షకులను బాగా నిరాశపరిచింది. ప్రస్తుతం వరుణ్ ఒక ఇండో కొరియన్ హారర్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు.

ఇంకా దక్కని అదృష్టం...

అక్కినేని కుటుంబం నుంచి భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అఖిల్‌కు ఇప్పటి దాకా ఒక్క సూపర్ హిట్ కూడా దక్కలేదు. ఎంతో శ్రమకోర్చి తీసిన 'ఏజెంట్' తీవ్ర నిరాశనే మిగిల్చింది. అఖిల్ త్వరలోనే రెండు ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడని వార్తలు వినబడుతున్నాయి.

రాబిన్‌హుడ్ అలరిస్తాడా?

2020లో వచ్చిన 'భీష్మ' తరవాత నితిన్‌కి ఒక్క హిట్ కూడా లేదు. 'చెక్', 'రంగ్ దే', మాస్ట్రో, 'మాచర్ల నియోజకవర్గం' మొదలైనవన్నీ నిరాశే మిగిల్చాయి. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న రాబిన్‌హుడ్ ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

నిరాశలే ఎక్కువ...

గోపిచంద్‌కు 'సౌఖ్యం' తరవాత ఒక్క హిట్ కూడా పడలేదు. ఆక్సిజన్, పంతం, సీటీమార్, అరడగుల బుల్లెట్, పక్కా కమర్షియల్, రామబాణం, భీమా, విశ్వం చిత్రాలు నిరాశనే మిగిల్చాయి. తాజాగా 'ఐబీ 71', 'ఘాజీ' వంటి చిత్రాలతో గుర్తింపుతెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక చిత్రంలో నటిస్తున్నాడు. ఇది ఏ మేరకు ప్రేక్షకులకు అలరిస్తుందో చూడాలి.

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
ఇన్‌సైడ్	వెబ్‌సిరీస్	మార్చి 17
కోకోమిలన్ లేన్	వెబ్‌సిరీస్	మార్చి 17
లవ్ అండ్ హిప్‌హాప్ 3-4	వెబ్‌సిరీస్	మార్చి 18
ది అవుట్‌రన్	హాలీవుడ్ మూవీ	మార్చి 18
ట్విస్టర్	డాక్యుసిరీస్	మార్చి 19
ఉమన్ ఆఫ్ ది డెడ్ 2	వెబ్‌సిరీస్	మార్చి 19
ది రెసిడెన్స్	వెబ్‌సిరీస్	మార్చి 20
ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్	హిందీ సిరీస్	మార్చి 20
బెట్ యువర్ లైఫ్	వెబ్‌సిరీస్	మార్చి 20
డెన్ ఆఫ్ థీవ్స్ 2: పంటేరా	హాలీవుడ్ మూవీ	మార్చి 20
వోల్ఫ్ కింగ్	యానిమేటెడ్ సిరీస్	మార్చి 20
ఆఫీసర్ ఆన్ డ్యూటీ	మలయాళ చిత్రం	మార్చి 20
గో	వెబ్‌సిరీస్	మార్చి 21



ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు



ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
లిటిల్ సైబీరియా	ఒరిజినల్ ఫిల్మ్	మార్చి 21
డ్రాగన్	తమిళ చిత్రం	మార్చి 21
సకమోటో డేస్	యానిమేషన్ సిరీస్	మార్చి 22
అమెజాన్ ప్రైమ్		
ఎ వాక్ అమాంగ్ ది టోంబ్‌స్టోన్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 16
పాప్‌స్టార్	హాలీవుడ్ మూవీ	మార్చి 16
ట్విస్టర్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 18
లాస్ట్ ఒన్ లాఫింగ్	వెబ్‌సిరీస్	మార్చి 20
టైలర్ పెర్రీస్ డూప్లిసిటీ	వెబ్‌సిరీస్	మార్చి 20
స్పాట్‌లైట్	హాలీవుడ్ మూవీ	మార్చి 22
జియో హాట్‌స్టార్		
అనోరా	హాలీవుడ్ మూవీ	మార్చి 17

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
శారద	కన్నడ చిత్రం	మార్చి 17
గుడ్ అమెరికన్ ఫ్యామిలీ	వెబ్‌సిరీస్	మార్చి 19
కన్నెడా	హిందీ సిరీస్	మార్చి 21
టాటా ఐపీఎల్	క్రికెట్ సిరీస్	మార్చి 22
వికెడ్	హాలీవుడ్ మూవీ (హిందీలో)	మార్చి 22
ఈటీవి విన్		
జితేందర్‌రెడ్డి	తెలుగు చిత్రం	మార్చి 20
హెచ్‌బీవో మ్యాక్స్		
ఎ బాడీ ఇన్ ది స్నో1	వెబ్‌సిరీస్	మార్చి 17
ఎ క్లీన్ షీట్	వెబ్‌సిరీస్	మార్చి 17
సింగ్ సింగ్	హాలీవుడ్ మూవీ	మార్చి 21
ఎ డీసెంట్ మాన్	వెబ్‌సిరీస్	మార్చి 22

భక్తిశ్రద్ధలతో హనుమాన్ పల్లకీ సేవ


స్వామివారి పల్లకీ సేవలో భక్తులు

షాద్‌నగర్ అర్బన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో పల్లకీసేవ నిర్వహించారు. భక్తి, భజన పాటలతో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టూ పల్లకిలో తిప్పారు. ఈ సందర్భంగా సీతారామ కల్యాణోత్సవానికి కొత్తపల్లి శివకుమార్‌రెడ్డి శ్రావణి దంపతులు రూ.15,116 విరాళంగా ఇచ్చారు. పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి. వసంతరావు, లింగారం రఘుగౌడ్, జి. రమేష్‌ముదిరాజ్, శంకర్‌గౌడ్, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, ఎస్. లక్ష్మయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

తలకొండపల్లి, మార్చి 15(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి, పేదల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీం, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్‌లు అన్నారు. మండలం కేంద్రంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.5 లక్షలతో చేపట్టే అంతర్గత మురుగు కాల్వ నిర్మాణం పనులకు శనివారం కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మైసమ్మ, నర్సింహ్మారెడ్డి, రమేశ్, నర్సింహ, అంజనేయులు, శ్రీనివాస్, యాదగిరి, నూకం శేఖర్, పురుషోత్తం, సురేశ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి


జేబీ విద్యాసంస్థలకు చెందిన స్ఫూర్తి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ నరేంద్ర కుమార్, తదితరులు

రంగారెడ్డి అర్బన్, మార్చి15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, లక్ష్యాలకు కట్టుబడి ఉంటే భవిష్యత్తులో రాణిస్తారని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రకుమార్ సూచించారు. మొయినాబాద్ మున్సిపల్ ఎన్కేపల్లి పరిధిలోని జేబీ విద్యాసంస్థల్లో శనివారం రాత్రి 25వ వార్షికోత్సవంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, ఐపీఎస్ ఆఫీసర్ రూపేష్, ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కమాండ్ ఇంటెలిజెన్స్ అధికారి మనోజ్ కునాల్ సింగ్‌లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. జేబీ విద్యసంస్థల కార్యదర్శి జేవీ కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, నిర్వాహకులు పాల్గొన్నారు. కాగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

విద్యార్థులు క్రీడలకు దూరం!

- ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత
- గేమ్స్‌కు దూరమవుతున్న స్టూడెంట్స్
- చదువుకే పరిమితం.. ఒత్తిడితో సతమతం!


హిమయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల

రంగారెడ్డి అర్బన్, మార్చి15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు క్రీడాలకు దూరమవుతున్నారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. క్రీడలు శరీర ధారుడ్యానికి, మానసిన ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి. ప్రతీ రోజు ఆటలకు ఎంతో కొంత సమయాన్ని కేటాయించాలని, క్రీడాకారులుగా రాణిస్తే ఉద్యోగాల్లో ప్రత్యేకమైన రిజర్వేషన్లు ఉంటాయని అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంటారు. అయితే, వాస్తవ పరిస్థితి మాత్రం దానికి భిన్నంగా ఉంటోంది. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీరోజు సాయంత్రం గంటసేపు విద్యార్థులతో వివిధ రకాల ఆటలు ఆడించేందుకు సమయం కేటాయించే వారు. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. దానికి కారణం ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా వ్యాయామ ఉపాధ్యాయుల కొరత ఉండటమే కారణం. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంపై అధికారులు దృష్టి సారించడం లేదనే ఆరోపణలున్నాయి. మొయినాబాద్ మండలంలో ప్రాథమిక పాఠశాలలు 32, ప్రాథమికోన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 15 ఉన్నాయి. దాదాపు ఆయా పాఠశాలల్లో 5వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటితో పాటు ఎయిడెడ్, కేజీబీవీ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయి. పెద్దమంగళారం, చందానగర్, కనకమామిడి, అజీజ్‌నగర్ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. అమ్డాపూర్ పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు మంజూరైనా నియామకం కాలేదు. అదేవిధంగా బాకారం జాగీర్, చిన్నమంగళారం, చిలుకూరు, హిమాయత్ నగర్, కేతిరెడ్డిపల్లి, రెడ్డిపల్లి, తోలుకట్ట, వెంకటపూర్, ఎన్కేపల్లి, మేడిపల్లి ఉన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం వ్యాయామ ఉపాధ్యాయులు కొనసాగుతున్న 5 పాఠశాలల్లో మాత్రం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కేటాయించారు. మిగతా పాఠశాలల్లో సైతం విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులను నియమించలేదు. కొన్ని పాఠశాలల్లో సర్వశిక్ష అభియాన్ ద్వారా వ్యాయామ ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. కాగా, వ్యాయామ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేస్తుండగా వారి స్థానంలో కొత్తగా నియామకాలు జరగడం లేదు. దాంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక తాత్కాలికంగా సర్వశిక్షణ అభియాన్ కింద వ్యాయామ ఉపాధ్యాయులను కొనసాగిస్తున్నారు. కాగా, ఆటలకు తగినంత సమయం కేటాయించడం లేదని, విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని విద్యావేత్తలు, పలు విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆటలతో ఎంతో మేలు

పిల్లలకు చదువు ఎంత అవసరమో ఆటలు కూడా అంతే అవసరం. శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయి ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు కేవలం పుస్తకాలతో నిత్యం కుస్తీపడుతున్నారు. దాంతో కాస్త మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దాంతో చదువుపై కూడా సరైన శ్రద్ధ చూపడం లేదని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు. గతంలో జరిగిన అనేక క్రీడా పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు గెలుచుకున్నారు. స్కూళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

\- మహేందర్ ముదిరాజ్, బాకారం జాగీర్

ప్రభుత్వమే నియమించాలి



మండలంలో మొత్తం 15 ఉన్నత ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 5 పాఠశాలలో పీఈటీలు ఉన్నారు. మిగతా 10 పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం పీఈటీలను నియమించాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. ఈ విషయమై త్వరలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

\- వెంకటయ్య, ఇన్‌చార్జి ఎంఈవో, మొయినాబాద్

ఇదేం నిర్లక్ష్యం!

(5వ పేజీ తరువాయి)

అవి అందటం లేదు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌ల నుంచి తీసుకువచ్చిన వ్యాక్సిన్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మధ్యాహ్నం వరకు వేయాల్సి ఉంటుంది. పలువురు ఏఎన్‌ఎంలు ఉదయం 11గంటల తర్వాతే ఆయా కేంద్రాలకు చేరుకుంటున్నారు. గంటల తరబడి వ్యాక్సిన్ క్యారియర్ మూతలను తెరిచి ఉంచుతుండటంతో పగటి ఉష్ణోగ్రతలకు ఐస్ కరిగి వాయిల్స్‌లోని వ్యాక్సిన్ పాడవుతోంది. ఒక్కో వాయిల్ పది మంది పిల్లలకు సరిపడా ఉంటుంది. ఆ నిష్పత్తి ప్రకారం ఇవ్వాల్సి ఉండగా అలా చేయడం లేదు. పిల్లలు వచ్చాకే వాయిల్స్ ఓపెన్ చేసి టీకా ఇవ్వాల్సి ఉంటుంది. కానీ.. రోజంతా దానిని ఓపెన్ చేసి ఉంచడంతో వ్యాక్సిన్ పాడై పిల్లలు అస్వస్థతకు గురై మృతిచెందుతున్నారు. కొంతమంది ఏఎన్‌ఎంలు ఒకవైపు ఫోన్లు మాట్లాడుతూ.. మరోవైపు పిల్లలకు ఇంజక్షన్లు చేస్తున్నారని ప్రజలు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మోతాదుకు మించి వ్యాక్సిన్ ఇవ్వడం, ఒక టీకా బదులుగా మరొకటి ఇస్తుండటం, నీడిల్స్ శరీరంలో విరిగిపోవడం వంటి తదితర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

రోడ్లపై టీకాల దర్శనం

గర్భిణులు, బాలింతలు, శిశువులకు ఇవ్వాల్సిన టీకాలు రోడ్లపై నిర్లక్ష్యంగా పారేస్తున్నారు. నిర్ధారించిన లక్ష్యం మేరకు తీసుకు వస్తున్న వ్యాక్సిన్ వేయకుండా ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. టీకాలు వేయకపోయినా వేసినట్లు తప్పుడు రికార్డులు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు టీకాల సరఫరా, నిల్వ, వినియోగంపై ఆరా తీయాల్సిన వైద్య శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడంతో లక్షల రూపాయల విలువ చేసే టీకాలు వృథా పడేస్తున్నారు.

వ్యాక్సిన్లు ఇవ్వాల్సిందిలా..

పిల్లలు జన్మించిన వెంటనే బీసీజీ (బాసిల్లే క్లామెట్టే గ్యూరిన్), ఓపీవీ (ఓరల్ పోలియో వాక్సిన్), హైపటైటిస్-బీ టీకాలు వేయించాలి. ఆరు, పది, 14 వారాలకు పెంటావలెంట్ వ్యాక్సిన్ (పెంటా 1,2, 3), ఓపీవీ(1,2,3), ఐపీవీ (ఇన్‌ఆక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్ 1,2,3), ఆర్‌వీవీ (రోటా వైరస్ వ్యాక్సిన్ 1,2,3), పీసీవీ (నిమోకోకల్ కంజుగేట్ వ్యాక్సిన్ 1,2) తొమ్మిది నెలలకు ఎంఆర్ (మీజిల్స్, తట్టు-1), జేఈ (జపనీస్ ఎన్‌సీఫాలిటిక్స్ వ్యాక్సిన్-1) విటమిన్ ఏ, పీసీవీ బూస్టర్, 16 నుంచి 24 నెలల మధ్య డీపీటీ (డిఫ్తీరియా, పెర్టుసిస్, టిటనస్) బూస్టర్, ఓపీవీ బూస్టర్, ఎంఆర్-2, జీఈ-1, విటమిన్ ఏ, 5 నుంచి 6 ఏళ్ల పిల్లలకు టీపీటీ బూస్టర్-2, 10 నుంచి 16 సంవత్సరాల పిల్లలకు టీటీ (టెటనస్, డిఫ్తీరియా) టీకాలు కచ్చితంగా వేయించాలి.

క్రైం కార్నర్

దాడికి పాల్పడిన ఆరుగురిపై కేసు

- అరెస్టు వారెంట్ ఇవ్వడానికి వెళ్లిన బెయిలిఫ్‌తో పాటు డీఎచ్‌ఆర్‌పై దాడి

కందుకూరు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): న్యాయమూర్తి తీర్పు ఆదేశాలతో అరెస్టు వారెంట్ ఇవ్వడానికి వెళ్లిన కోర్టు బెయిలిఫ్‌తో పాటు కేసు దాఖలు చేసిన వ్యక్తి(డీఎచ్‌ఆర్)పై ప్రతివాదులు(డబ్బు తీసుకున్న వారు) దాడిచేసిన కేసులో ఆరుగురిపై కందుకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డబ్బుల విషయమై సనత్‌నగర్‌కు చెందిన కె.నాగరాజు 2016లో కందుకూరు మండలంలోని మురళీనగర్, ధన్నారం గ్రామాలకు చెందిన ఐదుగురిపై ఇబ్రహీంపట్నం కోర్టులో ఈపీ దాఖలు చేశారు. ఫిబ్రవరిలో ఇబ్రహీంపట్నం ప్రధాన జ్యూడీషనల్ మెజిస్ట్రేట్ తీర్పులో భాగంగా నాగరాజుకు డబ్బులు ఇవ్వాల్సిన వారు తిరిగి చెల్లించాలని, లేని పక్షంలో శిక్షకు బాధ్యులను చేస్తూ అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈక్రమంలో ఈనెల 13న ఇబ్రహీంపట్నం కోర్టు బెయిలిఫ్ విష్ణు, నాగరాజు(డీహెచ్ ఆర్)తో కలిసి మురళీనగర్ గ్రామానికి అరెస్టు వారెంట్ ఇవ్వడానికి బయలుదేరారు. విషయం తెలుసుకున్న ప్రత్యర్థులు తమ గ్రామానికి రావద్దని మార్గ మధ్యలో చిప్పపల్లి గ్రామంలోనే ఉండాలని బెయిలిఫ్ విష్ణుకు ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చారు. అనంతరం కేసు విషయంలో ప్రత్యర్థులుగా ఉన్న వి.జవహర్‌నాయక్, ఎం.యాదయ్య, ఎం.లక్ష్మణ్ సింగ్, పిట్టల శేఖర్, జయరామ్‌లతో పాటు మురళీనగర్ గ్రామానికి చెందిన శివలు కలిసి బెయిలిఫ్ విష్ణు, నాగరాజులపై దాడి చేయడంతో పాటు వారు ప్రయాణిస్తున్న కారును పూర్తిగా ధ్వంసం చేశారు. బాధితులు వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో కందుకూరు పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి చెందిందని ఫిర్యాదు

శంషాబాద్ రూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి మృతి చెందిందని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్‌కు చెందిన భూషమోని ప్రమీల నిండు గర్భిణి. అయితే, భార్యకు 9 నెలలు నిండటంతో భర్త సాయిబాబు ఈ నెల 11న వైద్య పరీక్షల నిమిత్తం ముచ్చింతల్‌లోని జేఐఎంఎస్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. మూడు రోజుల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచి ఇంటికి తీసుకెళ్లాలని, ఈనెల 18న తిరిగి రావాలని వైద్యురాలు పూజిత సూచించారు. అనంతరం మందులు తీసుకొని భార్యాభర్తలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఈనెల 14న ఇంటివద్ద భోజనం చేసి నిద్రించిన ప్రమీలకు ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో భర్త సాయిబాబు అదే ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అయితే, రాత్రి 12.15 గంటలకు వైద్యుడు రామారావు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి భార్య ప్రమీల మృతి చెందిందని చెప్పాడు. దాంతో సాయిబాబు వైద్యుల నిర్లక్ష్యంతో తన భార్య మృతి చెందిందని, ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం మత్తులో యాసిడ్ తాగి వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): హోలీ సందర్భంగా మద్యం సేవించిన వ్యక్తి.. మత్తులో బాత్రూంలో ఉన్న యాసిడ్ తాగి మృతి చెందిన సంఘటన శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. శంషాబాద్ మండలం నర్కూడకు చెందిన కమ్మరి ఆనంద్ చారి(62) శుక్రవారం హోలీ సందర్భంగా బయటకు వెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చిన అతడు మద్యం మత్తులో రాత్రి 9.30 గంటల సమయంలో బాత్రూంలో ఉన్న యాసిడ్ తాగి బయటకు వచ్చాడు. మృతుడి భార్య లక్ష్మమ్మకు అనుమానం వచ్చి భర్త టీషర్ట్‌పై పడిన పసుపు రంగును చూసి బాత్రూంలోకి వెళ్లి చూడగా యాసిడ్ డబ్బా మూత కనిపించలేదు. దాంతో వెంటనే శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి వైద్యులు రెఫర్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి ఆనంద్‌చారి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైక్ దొంగ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

ఆమనగల్లు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): 2024 డిసెంబర్‌లో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లికి చెందిన సభావత్ వాల్యా అనే వ్యక్తి తన బైక్‌ను ఇంటి ముందు పార్క్ చేయగా రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ప్రాంతానికి చెందిన హాజీ అనే వ్యక్తి దొంగిలించినట్లు పోలీసులు గుర్తించి అదుపులోకి విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దాంతో బైక్‌ను స్వాధీనం చేసుకొని హాజీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆమనగల్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు

- 23 బాటిళ్ల నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా అయిన మద్యం బాటిళ్లు నగరంలో వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు.. ఎక్సైజ్ పోలీసులు పలుచోట్ల ఆకస్మిక దాడులు చేశారు. రెండుచోట్ల 23 బాటిళ్ల నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, మేడిపల్లి, మొయినాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫామ్‌హౌజ్‌లలో ఈవెంట్ పర్మిషన్ లేకుండా మద్యం వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ దాడిచేసింది. ఈ దాడిలో మేడిపల్లి పరిధిలో ఇతర రాష్ట్రాలకు చెందిన 15 మద్యం బాటిళ్లు, మొయినాబాద్ పరిధిలో 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం బాటిళ్ల ఛత్తీస్‌గఢ్, హర్యానా, ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి అక్రమంగా దిగుమతి చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

రంగులు చల్లారని కేసు

కొత్తూర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో హోలీ సందర్భంగా ఓ వర్గం వారిపై రంగుల చల్లిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీగౌడ్ తెలిపారు. ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన బాను, గణేష్, నర్సింహ, రాజులు హోలీ ఆడుతూ గ్రామంలో అటుగా వచ్చిన ఓ ఆటోపై రంగులు చల్లారని తెలిపారు. ఈ క్రమంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఓవర్గం వారిపై రంగులు పద్దాయని పేర్కొన్నారు. ఆటోడ్రైవర్ నసీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీగౌడ్ తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు


మహేశ్వరంలో ఎమ్మార్పీఎస్ నాయకుల అర్ధనగ్న ప్రదర్శన

ఆమనగల్లు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ చట్టం చేశాకే ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. తలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 5వ రోజుకు చేరాయి. దీక్షలను అంబేడ్కర్ పూలే జాతరకమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జి.సుధాకర్ ప్రారంభించారు. జంగారెడ్డిపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు కూర్చున్నారు. శేఖర్ యాదవ్, గొడుగు వెంకటయ్య, పోతుగంటి మహేశ్, జ్యోతయ్యలు, రాములు, నర్సింహ, మీసాల ప్రదీప్, మహేశ్, పోతుగంటి కుమార్, నాయకులు నారాయణ, సంపత్, మహేశ్, శేఖర్, సురేశ్, జంగయ్య, మహేశ్, శ్రీశైలం, గిరి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ అర్బన్ : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం స్పందించి, ఎస్సీ వర్గీకరణను అమలు పరిచే వరకు నిరసన దీక్షలను కొనసాగిస్తామని నర్సింహ మాదిగ తెలిపారు. నాయకులు పాండుమాదిగ, సాయిమాదిగ, మధుమాదిగ, నితిన్‌మాదిగ, శ్రీకాంత్‌మాదిగ, నాగేష్‌మాదిగ, శివకుమార్‌మాదిగ, వినోద్‌కుమార్‌మాదిగ, జాశ్వంత్‌మాదిగ, జగదీష్‌మాదిగ, అఖిల్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.


మహేశ్వరం : ఎస్సీ వర్గీకరణ చేశాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు అన్నారు. వర్గీకరణను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ మహేశ్వరంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. రవి, ప్రశాంత్, గణేష్, కృష్ణ, అర్జున్ శేఖర్, దశరత తదితరులు పాల్గొన్నారు.

వీర్లపల్లికి శుభాకాంక్షల వెల్లువ


శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం రేవంత్

రంగారెడ్డి అర్బన్/షాద్‌నగర్ అర్బన్/కేశంపేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి) షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి, పీసీపీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైన ఆయనకు విరామ సమయంలో ఎమ్మె ల్యే రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా హ్యాపీ బర్త్‌డే శంకర్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు లగడపాటి రాజగోపాల్‌రెడ్డి, శ్రీహరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శంకర్ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి బ్యాండ్ మేళాలతో భారీ కేక్‌ను కట్ చేయించారు. శనివారం ఉదయం షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు వద్ద క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి, అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద వేద పండుతులు ఆశీర్వచనం చేశారు. క్యాంపు కార్యాలయానికి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి, ఎమ్మెల్యేను సన్మానించడానికి పోటీ పడ్డారు. ప్రభుత్వ అధికారులు, జర్నలిస్టులు ఎమ్మెల్యేను సన్మానించి అభినందనలు తెలిపారు. కేశంపేట మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. మాజీ జడ్పీటీసీ విశాలశ్రవణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మండలాధ్యక్షురాలు పుష్పలత తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి


చేవెళ్ల : మాట్లాడుతున్న ఎంఈవో పురందాస్

చేవెళ్ల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలనికి అనుగుణంగా విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని చేవెళ్ల ఎంఈవో పురందాస్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె. పాండుయాదవ్. తెలిపారు. శనివారం తంగడ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కోసం ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా విద్యార్థులకు కంప్యూటర్స్ తరగతులు నిర్వహించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా స్కూల్‌ను ఎంపిక చేసింది. ఈమేరకు వారు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాకమిటీ చైర్మన్ జాకీర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు ఉన్నారు.

చౌదరిగూడ : పాథమిక పాఠశాలలో విద్యార్థుల్లో కనీస సౌకర్యాల పెంపునకు ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లేడ్ చౌదరిగూడ ఎంఈవో కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల ఉన్నత పాఠశాలలో ఏఐ తరగతులను జీహెచ్‌ఎం వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు మరింత మెరుగైన సామర్థ్యాలు సాధించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ మహేష్, వీరేష్‌లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' నిధులు విడుదల చేయాలి

కేశంపేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): యాసంగి పూర్తి కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా' నిధులు విడుదల చేయడం లేదని, రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, కుమార్‌గుప్తాలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, రైతులకు మాత్రం ఒరిగిందేమీ లేదని తెలిపారు. కాంగ్రెస్ ఏ ఒక్క పథకాన్నీ పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదని విమర్శించారు.

రేపు కంటి వైద్యశిబిరం

ఆమనగల్లు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఆర్‌వో పాష తెలిపారు. ఎనుగొండ రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మహేశ్వరం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై ఈ నెల 17, 18వ తేదీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని మహేశ్వరం మండల సీఐటీయే కన్వీనర్ శేఖర్ అన్నారు. ధర్నాను ఉద్దేశించి శనివారం మహేశ్వరం సీడీపీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకం, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలన్నారు. బాల్‌రాజ్ టీచర్ల పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్‌కు అంతర్జాతీయ ఖ్యాతి

కడ్తాల్, మార్చి15(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవా కార్యక్రమాల నిర్వాహణలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ కు అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిచి స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా నిలిచిందని లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. కడ్తాల బస్టాండ్ ఆవరణలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాగి అంబలి కేంద్రాన్ని శనివారం చెన్నకిషన్‌రెడ్డి సందర్శించారు. వేసవి ఎండల నేపథ్యంలో ప్రయాణికుల, ప్రజల, బాటసారుల సౌకర్యార్థం, రంజాన్ మాస కార్యక్రమాల్లో భాగంగా కడ్తాలకు చెందిన దివంగత మహ్మద్ బాసిత్‌అలీ, ఖైరున్నీసా బేగంల జ్ఞాపకార్థం వారి కుమారుడు జహంగీర్‌అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాగి జావాను స్థానికులు, లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. వేసవి ముగిసే వరకు అంబలికేంద్రాన్ని కొనసాగిస్తామని క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్‌లు తెలిపారు. ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సభ్యులు గోవర్ధన్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం వెంకటేశ్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, ప్రభులింగం, ఇమ్రాన్‌బాబా, రాజేందర్, లక్ష్మయ్య, తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

తలకొండపల్లి, మార్చి15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘం సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను శనివారం దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈనెల 17న నిర్వహించే దేవునిపడకల్ వేంకటేశ్వర స్వామి కల్యాణం నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సాయికుమార్‌కు అందజేశారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

కొత్తూర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొడిచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌గౌడ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరమ్మతుల కారణంగా కొడిచర్ల, పెంజర్ల, ఖాజిగూడ, కొడిచర్ల తండాల్లో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

పట్నంలో ధ్యాన శిబిరం ప్రారంభం

ఇబ్రహీంపట్నం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ, రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల ఉచిత ధ్యాన శిబిరం శనివారం సాయంత్రం ఇబ్రహీంపట్నంలో ప్రారంభమైంది. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న వాసవి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ధ్యానులు, పలువురు యువత, మహిళలు పాల్గొన్నారు. 15 సంవత్సరాలు పైబడిన వారికి ఈ శిక్షణ నిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.

(13వ పేజీ తరువాయి)

566	74	పట్టా	మెట్ట/ మాగాణి	4.02 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 75	చింత పట్ల గ్రామం				
567	75/ఇ	పట్టా	మెట్ట/ మాగాణి	2.39 00	వల్లాల కిష్టా రెడ్డి (రాంరెడ్డి)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
568	75/ఆ3	పట్టా	మెట్ట/ మాగాణి	0.29 00	సత్యనారాయణ రెడ్డి వల్లాల (రాంరెడ్డి)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
569	75/ఆ1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 00	మల్లెపల్లి అంజయ్య యాదవ్ (నర్సింహా)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
570	75/ఆ1/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.02 00	గుర్క వెంకటయ్య (నర్సింహా)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
571	75/ఆ4/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.38 00	గుర్క వెంకటయ్య (నర్సింహా)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
572	75/ఆ4/1	పట్టా	మెట్ట/ మాగాణి	2.00 00	బల్లెబోయిన వనిత (బల్లెబోయిన యెల్లేష్ యాదవ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
573	75/ఆ1/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	దొడ్డి పద్మ (యాదయ్య)	సర్వే. నం. 68	సర్వే. నం. 74	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
		మొత్తం		8.05									
574	76/ఈ	పట్టా	మెట్ట/ మాగాణి	0.14 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
575	76/ఎ	పట్టా	మెట్ట/ మాగాణి	0.34 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
576	76/ఈ	పట్టా	మెట్ట/ మాగాణి	0.34 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
577	76/ఏ	పట్టా	మెట్ట/ మాగాణి	0.14 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
578	76/ఇ	పట్టా	మెట్ట/ మాగాణి	0.14 00	బాస్కరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
579	76/రు/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 50	బాస్కరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
580	76/రూ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 50	బాస్కరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
581	76/అ/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.07 00	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
582	76/అ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.07 00	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
583	76/ఆ/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.06 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
584	76/ఆ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.06 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
585	76/రు/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
586	76/రూ/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
587	76/రు/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 50	కూరెళ్ల వేములయ్య (కూరెళ్ల నర్సింహా)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
588	76/రూ/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 50	కూరెళ్ల వేములయ్య (కూరెళ్ల నర్సింహా)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 68	చింత పట్ల గ్రామం				
		మొత్తం		5.06									
589	77/1	పట్టా	మెట్ట/ మాగాణి	17.22 00	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68	సర్వే. నం. 68	సర్వే. నం. 78	సర్వే. నం. 68				
590	78/ఈ	పట్టా	మెట్ట/ మాగాణి	0.21 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
591	78/ఉ	పట్టా	మెట్ట/ మాగాణి	1.12 50	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
592	78/ఇ	పట్టా	మెట్ట/ మాగాణి	0.20 00	బాస్కరెడ్డి గుర్రం (నారాయణరెడ్డి)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
593	78/రు/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 00	బాస్కరెడ్డి గుర్రం (నారాయణరెడ్డి)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
594	78/రూ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 50	బాస్కరెడ్డి గుర్రం (నారాయణరెడ్డి)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
595	78/ఈ/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.04 00	మండల లక్ష్మయ్య (లక్ష్మయ్య)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
596	78/ఎ	పట్టా	మెట్ట/ మాగాణి	0.21 00	మండల సాయిలు (జంగయ్య)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
597	78/రు/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.00 50	మండల అంజయ్య (రామయ్య)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
598	78/ఈ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.24 25	మండల భాస్కర్ (మండల లక్ష్మయ్య)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
599	78/ఈ/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.24 25	మండల కృష్ణకాంత్ (లక్ష్మయ్య)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
600	78/అ/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
601	78/అ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
602	78/ఆ/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
603	78/ఆ/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
604	78/రు/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 00	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
605	78/రూ/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.00 50	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
606	78/రూ/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 00	సిరి లక్ష్మీసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మీ సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే. నం. 68 &79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76 &68				
607	78/రు/1/3	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 50	కూరెళ్ల వేములయ్య (కూరెళ్ల నర్సింహా)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
608	78/రూ/1/3	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 00	కూరెళ్ల వేములయ్య (కూరెళ్ల నర్సింహా)	సర్వే. నం. 68&79	సర్వే. నం. 77	సర్వే. నం. 19	సర్వే. నం. 76&68				
		మొత్తం		7.33									
609	79/ఆ1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.09 00	మల్లారెడ్డి కొలను (వెంకట్రామి రెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 78	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
610	79/ఆ2/2/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.06 00	మండల సాలమ్మ (నర్సింహా)	సర్వే. నం. 19	సర్వే. నం. 78	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
611	79/అ	పట్టా	మెట్ట/ మాగాణి	0.26 00	టీ విద్యా సాగర్ (టీ ప్రభాకర్)	సర్వే. నం. 19	సర్వే. నం. 78	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
612	79/ఆ2/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.13 00	టీ సందీప్ సాగర్ (టీ ప్రభాకర్)	సర్వే. నం. 19	సర్వే. నం. 78	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
613	79/ఆ2/2/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.07 00	టీ సందీప్ సాగర్ (టీ ప్రభాకర్)	సర్వే. నం. 19	సర్వే. నం. 78	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
614	79/ఆ1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.17 00	దుద్యకూరు రాజశేఖర్ (శ్రీనివాసులు)	సర్వే. నం. 19	సర్వే. నం. 78	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
		మొత్తం		1.38									
615	80/ఆ4	పట్టా	మెట్ట/ మాగాణి	0.34 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
616	80/ఆ3/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.21 00	బాస్కరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
617	80/ఆ5/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.26 00	బాస్కరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
618	80/ఆ6/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.26 00	బాస్కరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
619	80/ఆ1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.15 50	మేఘనాదరెడ్డి కొలను (వెంకట్రామిరెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
620	80/ఆ2/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.15 50	మేఘనాదరెడ్డి కొలను (వెంకట్రామిరెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
621	80/ఆ5/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.26 00	రాంరెడ్డి కె (వెంకట్ రెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
622	80/ఆ6/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.25 50	రాంరెడ్డి కె (వెంకట్ రెడ్డి)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
623	80/ఆ7	పట్టా	మెట్ట/ మాగాణి	0.31 00	మండల సాయిలు (జంగయ్య)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
624	80/ఆ/1	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	కుంటి బాలరాజు (కుంటి లక్ష్మయ్య)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
625	80/ఆ/2	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	కుంటి రాములు (కుంటి లక్ష్మయ్య)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
626	80/ఆ/3	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	కుంటి యాదయ్య (కుంటి లక్ష్మయ్య)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
627	80/ఆ/4	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	కుంటి పర్వతాలు (కుంటి లక్ష్మయ్య)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
628	80/ఆ1/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.15 50	మొహమ్మద్ జావీద్ (మహమ్మద్ జాఫర్)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
629	80/ఆ2/2	పట్టా	మెట్ట/ మాగాణి	0.15 50	మొహమ్మద్ జావీద్ (మహమ్మద్ జాఫర్)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
630	80/ఆ3/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.11 00	విస్లావత్ బాలు (బిల్యా)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
631	80/ఆ5/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.25 50	విస్లావత్ బాలు (బిల్యా)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
632	80/ఆ6/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	0.26 00	విస్లావత్ బాలు (బిల్యా)	సర్వే. నం. 19	సర్వే. నం. 68	సర్వే. నం. 19	సర్వే. నం. 19				
		మొత్తం		11.34									
633	81/ఆ1	పట్టా	మెట్ట/ మాగాణి	6.01 00	మల్లెపల్లి అంజయ్య (నర్సింహా)	సర్వే. నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే. నం. 19	సర్వే. నం. 82				
634	81/ఆ1/1/1	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	మల్లెపల్లి అంజయ్య (నర్సింహా)	సర్వే. నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే. నం. 19	సర్వే. నం. 82				
635	81/ఆ2	పట్టా	మెట్ట/ మాగాణి	4.00 00	పస్నూరి జంగయ్య (జంగయ్య)	సర్వే. నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే. నం. 19	సర్వే. నం. 82				
636	81/ఆ2	పట్టా	మెట్ట/ మాగాణి	1.00 00	పస్నూరి జంగయ్య (జంగయ్య)	సర్వే. నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే. నం. 19	సర్వే. నం. 82				
637	81/ఆ1/1/2	పట్టా	మెట్ట/ మాగాణి	2.00 00	ఉమేష్ కేడియా (లేట్ గుజ్జరిలాల్ కేడియా)	సర్వే. నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే. నం. 19	సర్వే. నం. 82				
		మొత్తం		14.01									
638	82	పట్టా	మెట్ట/ మాగాణి	7.07 00	బాకలి పుల్లయ్య (బాకలి) పుల్లమ్మ (బాకలి) బురానోద్దీన్(md)	సర్వే. నం. 19 & 81	చింత పట్ల గ్రామం	సర్వే. నం. 87	సర్వే. నం. 83 & 84				
		పూర్తి మొత్తం		821.11									

ఈ ప్రకటన సెక్షన్-11(1) యొక్క హేతుబద్ధమైన నష్టపరిహారం హక్కు మరియు భూసేకరణ, పునరావాస మరియు పునరాశ్రయ చట్టం 2013 (చట్టం నం.30/2013) హేతుబద్ధమైన నష్టపరిహారం మరియు భూసేకరణ, పునరావాస మరియు పునరాశ్రయంలో పారదర్శకత (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నం.21 యొక్క 2017) చే సవరించబడిన విధంగా దాని క్రింద సంబంధించిన అందరి కొరకు పై చట్టం ఏర్పాటు క్రింద ప్రకటించబడింది.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్, రెవెన్యూ డివిజనల్ అధికారి/భూమి సేకరణ అధికారి యొక్క కార్యాలయంలో పని వేళలలో ఏ పని రోజు అయినా భూమి యొక్క ప్లాన్ తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్-12లో నిర్దేశించబడిన విధంగా మరియు ఏర్పాటు ప్రకారం జిల్లా కలెక్టర్-కం-ఎప్రోప్రియేట్ గవర్నమెంట్ వారు, రెవెన్యూ డివిజనల్ అధికారి/భూసేకరణ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్ మరియు వారి సిబ్బందిని భూమిలోకి ప్రవేశం, మరియు భూమి సర్వే, ఏ భూమికైనా లెవెల్స్ తీసుకోవడం, త్రవ్వకం, లేదా సబ్-సోయిల్‌లోనికి బోర్, మరియు అవసరమైన ఇతర అన్ని పనులు సరియైన వారి పని యొక్క ఆదేశితంగా అమలు చేసుకోవడానికి హర్షామోదం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా అటువంటి ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి ఆ భూమిపై చట్టం యొక్క 11(4) సెక్షన్ క్రింద ఏ వ్యక్తి, ఎటువంటి వ్యవహారాలు లేదా భూమి యొక్క వ్యవహారాలకు కారణమయ్యేవి ఏదీ అనగా అమ్మకం/కొనుగోలు వగైరా, లేదా ఆ భూమిపై చిక్కులు సృష్టించడం చేయకూడదు.

సేకరణకు అభ్యంతరాలు, ఏమైనా వుంటే మరియు ఆసక్తి గల/నష్టపరిహారం యొక్క సంప్రదింపుల సెటిల్‌మెంట్ ప్రభావితాలు గల వ్యక్తులందరూ వారి క్లైమ్‌లు భూమి పట్ల ఆసక్తి గల వ్యక్తి చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి (60) రోజులలోపుగా వారి అభ్యంతరాలు, క్లైమ్‌లు జిల్లా కలెక్టర్/అధీకృత అధికారి ఎదుట దాఖలు చేసుకొనవచ్చును.

సం/-.తహసీల్దార్ యాచారం మండలం | సం/-.రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఇబ్రహీంపట్నం డివిజన్ | సం/-.అదనపు కలెక్టర్(R) రంగారెడ్డి జిల్లా | సం/-.జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా

DIPR RO.NO: 799/LA/PP/Advt/Agency/2024-25

బస్సు బంద్‌తో ఇబ్బందులు

- నడుచుకుంటూనే పాఠశాలకు విద్యార్థులు
- బస్సు రాక నెలలుగా బాలల యాతన
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



బస్‌స్టాప్ వద్ద లిఫ్ట్‌కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

కేశంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఆ విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే రోజూ చుక్కలు చూడాల్సిందే! బస్సు రాక.. ప్రైవేట్ వాహనదారులు లిఫ్ట్‌ఇవ్వక దూర భారంతో నడుచుకుంటూ వెళ్లి చదువులు కొనసాగిస్తున్నారు తొమ్మిదిరేకుల గ్రామ విద్యార్థులు. వారి సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి వరకు చదువుతున్నారు. పైతరగతులకు కాకునూర్, కేశంపేట జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్తున్నారు. తొమ్మిదిరేకుల విద్యార్థులు కాకునూర్ వెళ్లాలంటే ఐదు కిలో మీటర్లు ప్రయాణం చేయాలి. కేశంపేట పది కిలో మీటర్లు. తొమ్మిదిరేకులకు ఆర్టీసీ బస్సు లేక విద్యార్థులు పాఠశాలకు నడుచుకుంటూ లేదా సైకిళ్లపై వెళ్తున్నారు. ఎండ, వాన కాలాల్లో వారి సమస్యలు రెట్టింపవుతున్నాయి. ఎవరైనా లిఫ్ట్ ఇస్తే వారి వాహనంపై వెళ్తున్నారు. విద్యార్థులకిది నిత్యకృత్యం. గతంలో షాద్‌నగర్ ఆర్టీసీ డిపో నుంచి లింగధనకు ఉదయం 7 గంటలకు బస్సు ఉండేది. 8:30గంటలకు లింగంధన వచ్చి 10గంటలకు షాద్‌నగర్ చేరేది. ఈ బస్సు విద్యార్థులకు, గ్రామస్థులకు అనుకూలంగా ఉండేది. అయితే ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని ప్రారంభించిన తరువాత గ్రామానికి బస్సు బంద్‌ైంది. దీంతో విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. నిత్యం 5 నుంచి 10 కిలోమిటర్లు నడవడమో లేదా ప్రైవేట్ వాహనాలు, సైకిళ్లపై వెళ్లడమో చేస్తున్నారు. నడిచి అలిసిపోయి పాఠాలు సరిగా వినలేకపోతున్నామని, క్లాస్ రూమ్‌లో నిద్ర వస్తోందని విద్యార్థులు చెబుతున్నారు. ఒంటిపూట బడులు ప్రారంభమైన నేపథ్యంలో మధ్యాహ్నం ఎండలో ఇంటికి చేరుకుంటున్నారు. అధికారులు విద్యార్థులకు, ఇతర ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నడవలేక పోతున్నాం



స్కూల్‌కు రోజూ నడిచి పోతున్నాం. బస్సులేక ఎవరిని పడితే వారిని లిఫ్ట్ అడుగుతున్నాం. కొందరు మా పరిస్థితిని చూసి లిఫ్ట్ ఇస్తున్నారు. లిఫ్ట్ లేకపోతే నడుచుకుంటూ పాఠశాలకు పోతున్నాం.

- ప్రణయ్, 9వ తరగతి, తొమ్మిదిరేకుల

అలిసిపోయి.. అలస్యంగా వెళ్తున్నాం



స్కూల్‌కు నడిచివెళ్తూ అలిసిపోతున్నాం. పాఠశాలకు అలస్యంగా వెళ్తున్నాం. మార్చిలో ఎండలు ఎక్కువయ్యాయి. ఎండలో నడవలేక పోతున్నాం. ఒంటిపూట బడితో మధ్యాహ్నం 12గంటలకు స్కూల్ వదిలితే ఎండలో ఇంటికి ఎలా వెళ్లాలో అర్థం కావడంలేదు. అధికారులు విద్యార్థులకు కోసం బస్సు నడపాలి.

- శివకుమార్, 10వ తరగతి, తొమ్మిదిరేకుల

పిల్లల తిప్పలు చూడలేకపోతున్నాం



స్కూల్ పిల్లల తిప్పలు చూడలేక పోతున్నాం. నేను అప్పుడప్పుడు ఉదయం కేశంపేటకు వెళ్తాను. ఆ సమయంలో పిల్లలకు లిఫ్ట్ ఇస్తాను. రోజూ వారికి లిఫ్ట్ ఎవరివ్వాలి. షాద్‌నగర్ నుంచి లింగంధన వరకు గతంలో బస్సు నడిచేది. 8 నెలలుగా షాద్‌నగర్ డిపో బస్సు బంద్‌ైంది. కష్టపడి వేయించుకున్న బస్సును అధికారులు బంద్ చేయడంతో ఇటు విద్యార్థులు, అటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

- మధుసూదన్‌గౌడ్, మాజీ సర్పంచ్, లింగంధన

జర్నలిస్టులు తన్వీ, రేవతిలను విడుదల చేయాలి



చంచల్‌గూడ జైలు నుంచి బయటకొస్తున్న బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్ అర్బన్, మార్చి(ఆంధ్రజ్యోతి): రైతు రుణమాఫీ, రైతుబంధు రావడం లేదని ప్రశ్నిస్తూ యూట్యూబ్ చానళ్లలో ప్రచారం చేసిన మహిళా జర్నలిస్టులు తన్వీయాదవ్, రేవతిలపై ప్రభుత్వం కేసులు పెట్టి జైలుకు పంపడం అన్యాయమని బీఆర్ఎస్ నాయకులు వై.రవీందర్‌యాదవ్, ఈటె గణేష్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో ఉన్న వారిని శనివారం కలిసొచ్చి నాయకులు ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయలేదని, రైతుబంధులను ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకొనుంటే మహిళా జర్నలిస్టులు ప్రశ్నించే వారుకాదని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసులు పెట్టి జైలుకు తరలించిన ఇద్దరిని విడుదల చేయాలని తెలిపారు. జర్నలిస్టులను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నవీన్, గుడ్డుయాదవ్, రాజశేఖర్, శ్రీను, పరశురాం ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవద్దు

చౌదరిగూడ, మార్చి 15(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటును కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సరైంది కాదని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి దొడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం షాద్‌నగర్‌లోని పెన్షనర్స్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం తుమ్మలపల్లిలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు చేస్తున్న పనులను కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవరగ అధ్యక్షుడు శ్రీనివాస్, చెన్నయ్య, గ్రామస్థులు ప్రశాంత్, శ్రీకాంత్, ప్రవీణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆమనగల్లు, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, కల్వకుర్తి మండలాల్లో శనివారం పర్యటించారు. స్వయం ఉపాధి కింద యువకులు ఏర్పాటు చేసుకున్న దుకాణాలను ఆయన ప్రారంభించారు. టాస్క్ ద్వారా యువతకు శిక్షణిచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 25న జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్ రెడ్డి, రమేశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులిస్తాం



రేషన్‌కార్డులందజేస్తున్న కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి

మంచాల, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలం ఆరుట్లలో కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 755 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, వాటిని త్వరలో పంపిణీ చేస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ కుటుంబానికి కార్డులస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, నాయకులు ఎ.రాజు, పి.శ్రీనివాస్, చంద్రయ్య, రావుల బాషయ్య, రాములు, సూరసురేష్, బి.కృష్ణ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమీషన్లను వెంటనే చెల్లించండి



మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి):తెలంగాణ రాష్ట్రంలోని రేషన్‌డీలర్ల పెండింగ్ కమీషన్లను వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా రేషన్ డీలర్ల కమీషన్లను విడుదల చేయకపోవడంతో డీలర్లు ఆర్థికగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే చేగుంటలో రేషన్ డీలర్ ప్రభాకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లకు గౌరవ వేతనాలిచ్చి, పెండింగ్‌లో ఉన్న కమీషన్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించి, వారు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

దౌల్తాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి):మండలంలోని చెల్లాపూర్ గ్రామ సుంకరనగర్ హనుమాన్ ఆలయ ఆవరణలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్రావ్, మండల ప్రధాన కార్యదర్శి కోట్ల హనుమంతు, నాయకులు వెంకట్‌రెడ్డి, వీరన్న, కోట్ల హనుమంతు, నర్సప్ప, మల్లేశ్, హనుమంతు తదితరులు హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత అలవర్చుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.

రైతు రుణాలను సకాలంలో చెల్లించాలి

శంషాబాద్ రూరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని సహకార సంఘం అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ సతీశ్ అన్నారు. శనివారం మల్కారం సొసైటీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. నూతనంగా 9 మంది రైతులకు రుణాలు రూ.37,26,800, పంట రుణం కింద రూ.38,70,000 ఇచ్చేందుకు దరఖాస్తులు పెట్టుకోవాల్సిందిగా సభ్యులకు సూచించారు. అనంతరం రుణాల సంబంధించి రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వాజీద్‌ఖాన్, టి.శంకరయ్య, లక్ష్మి, కృష్ణారెడ్డి, రెడ్యా, సెక్రటరీ సురేందర్, నీరటి విక్రం, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక

డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్



హైదరాబాద్, మార్చి15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక డైరీని సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలోని తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బోధనపల్లి వేణుగోపాల్‌రెడ్డి, సాదిక్, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, సభ్యుడు కంచె రాజు పాల్గొన్నారు.

148 వాహనాల వేలం : ఎస్పీ నారాయణరెడ్డి



వికారాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్ల పరిధిలో వదిలేసిన, గుర్తు తెలియని 148 వాహనాలను వేలం వేస్తామని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి శనివారం తెలిపారు. పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను వేలంలో విక్రయించేందుకు నిర్ణయించామని, ఈ వాహనాల్లో ఏవైనా అభ్యంతరాలు, యాజమాన్య హక్కులుంటే అ లాంటి వారు ఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని, ఏడు రోజుల్లో వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చని వివరించారు. అలా చేయని పక్షంలో.. ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో మార్చి 26న వేలం వేసి క్లియర్ చేస్తామని తెలిపారు. ఈ విషయంలో ఏదైనా సమాచారం కోసం అదనపు ఎస్పీ టీవీ.హన్మంతరావు సెల్ నంబర్ 87126 70012లో సంప్రదించాలన్నారు. వాహనాల వివరాలు ఫేస్‌బుక్, వాట్సాప్ ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

'ఇండస్ ఇండ్' బ్రాంచ్‌లో అక్రమాలు

- లోన్ తీసుకున్న వారి నుంచి అధిక డబ్బు వసూలు
- ఖాతాదారుల నుంచి ప్రైవేట్ వ్యక్తులకు డబ్బు మళ్లింపు



వికారాబాద్‌లోని ఇండస్ ఇండ్ బ్యాంక్



రైతు చెల్లింపులు ఇలా..

వికారాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి):కొందరు బ్యాంకర్లు ఖాతాదారులు కట్టాల్సిన మొత్తం కంటే ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారు. సిబ్బంది, మేనేజర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఉన్న బాకీకి రెండింతల కట్టాలని, ఉన్నతాధికారులతో మాట్లాడి తగ్గింపు చేయిస్తామని నమ్మబలికి డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి ఘటనే వికారాబాద్‌లోని ఇండస్ ఇండ్ బ్యాంక్ బ్రాంచ్‌లో వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. మర్పల్లి మండలం బూచన్‌పల్లికి చెందిన రైతు వీరసేనారెడ్డి ఇండస్ ఇండ్‌లో ట్రాక్టర్ రుణం తీసుకున్నారు. అతడు ఆరు నెలలకోసారి రూ.1.7లక్షలు చెల్లిస్తూ అప్పు తీర్చాడు. చివరగా రైతు రూ.4,310 చెల్లించాల్సి ఉండగా చెక్‌బౌన్స్ అయింది. దీంతో కలెక్షన్ ఏజెంట్లు రూ.9వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.4,310లకు రూ.9వేలు ఎందుకు చెల్లించాలని రైతు ప్రశ్నించాడు. దీంతో కలెక్షన్ ఏజెంట్ కరుణాకర్‌రెడ్డి తాను ఉన్నతాధికారులతో మాట్లాడి తగ్గిస్తానని, రూ.7,500 చెల్లించాలని రైతుకు ఫోన్‌చేశాడు. తన నంబర్‌కు ఫోన్‌పే లేదని, తానిచ్చే నంబర్‌కు రూ.7,500 పేమెంట్ చేయాలనడంతో రైతు చెల్లించాడు. రశీదు అంకెల్లో రూ.7,500, అక్షరాల్లో 4,310 చెల్లించినట్టు ఇవ్వడంతో రైతు అనుమానించి విషయాన్ని విలేకరులకు చెప్పాడు. బ్యాంక్‌కు వెళ్లి ప్రశ్నించగా వెంటనే సదరు వ్యక్తి 3,200 రైతుకు తిరిగి చెల్లించాడు. తప్పయిందని, ఎవరికీ చెప్పొద్దని బతిమాలాడు. అయితే బ్యాంక్‌లో వాహన లోన్ విభాగంలో ఇలాంటి అవకతవకలు భారీగానే జరిగినట్టు తెలుస్తోంది. ఇదే విషయమై బ్రాంచ్ మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి వివరణిస్తూ.. కలెక్షన్ ఏజెంట్ తప్పు చేసినట్టు గుర్తించి అతడిని ఉద్యోగం నుంచి తప్పించాలని ఉన్నతాధికారులకు తెలిపామన్నారు.

యువ వికాసం

- వికసిత్ భారత్ నమోదులో సిద్దిపేట నోడల్ డిస్ట్రిక్ట్ యూత్ హవా
- నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ

సిద్దిపేట కల్చరల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు యువతను భాగస్వామ్యం చేయాలని రూపొందించిన కార్యక్రమం వికసిత్ భారత్ పార్లమెంట్. కేంద్ర యువజన, క్రీడశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27 నుంచి యువత నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించారు. ఈ నమోదులో సిద్దిపేట నోడల్ జిల్లా యువత నుంచి విశేష స్పందన వస్తోంది. దేశవ్యాప్తంగా చూస్తే శనివారం వరకు 725పైగా వీడియోలను యువత అప్లోడ్ చేసింది. రెండో స్థానంలో 600పైచిలుకు వీడియోలతో తమిళనాడు ఉంది. ఆదివారంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది.

కళాశాలల భాగస్వామ్యం

దేశ వ్యాప్తంగా 300 నోడల్ జిల్లాలు ఉండగా ఉస్మానియా పరిధిలో 4నోడల్ జిల్లాలున్నాయి. వాటిల్లో సిద్దిపేట ఒకటి. మేడ్చల్ మల్కాజిగిరి, జనగాం, సిద్దిపేట జిల్లాలను కలిపి ఒక నోడల్ కళాశాలగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీని నియమించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సునీత చైర్‌పర్సన్, నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించగా, కోఆర్డినేటర్‌గా శ్రద్ధానందం, డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్, ఎన్‌వైకే కో-ఆర్డినేటర్ ఈ కమిటీలో ఉన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. ఈ సంవత్సరం కళాశాలల భాగస్వామ్యంతో కార్యక్రమ నిర్వాహణ చేపట్టనున్నారు. ఈ నెల 20న నోడల్ డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ నోడల్ జిల్లా నుంచి వచ్చిన వీడియోలను స్క్రూటినీ చేసి జిల్లా నుంచి 150 మందిని ఎంపిక చేస్తారు. ఎంపికైన వారితో సిద్దిపేట డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న జిల్లా స్థాయి కాంపిటీషన్ ఉంటుంది. ప్రముఖుల సమక్షంలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అంశంపై యువత మాట్లాడాల్సి ఉంటుంది. ఇక్కడ 10 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జాతీయస్థాయికి పదిమందిని సెలక్ట్ చేస్తారు. వీరికి పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఉంటుంది. నోడల్ ఆఫీసర్ డా.సునీత మాట్లాడుతూ.. యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. డాక్టర్ శ్రద్ధానందం, మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు కోసం యువత ఐడియాలజీని ఉపయోగించుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా సిద్దిపేట నోడల్ జిల్లా నుంచి అత్యధిక వీడియోలు అప్లోడవడం, మన యువత ముందుకు రావటం గర్వంగా ఉందన్నారు.